క్లుప్తంగా

నిష్పక్షపాతంగా ఆడిట్

ఆకివీడు: స్థానిక నగర పంచాయతీ 2021-22 రికార్డుల ఆడిట్ కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఆడిటర్ వెంకటేశ్వరరావు విలేకరులతో మాట్లాడుతూ నిష్పక్షపాతంగా రికార్డుల పరిశీలిస్తామన్నారు. నెల రోజుల పాటు ఆడిట్ ఉంటుందని, మే 1 నాటికి రిపోర్ట్ అందుతుందని తెలిపారు. ప్రధాన ఆడిటర్ అబ్రహ్మం ఆధ్వర్యంలో ఐదుగురు సిబ్బందితో రికార్డులను తనిఖీ చేసున్నామన్నారు. నగర పంచాయతీ ఏర్పడిన తరువాత ఆదాయం పెరగలేదన్నారు. చింతలపూడి, ఆకివీడు పంచాయతీలు ఒకేసారి నగర పంచాయతీగా ఏర్పడ్డాయని, అయితే చింతలపూడి నగర పంచాయతీ ఆదాయం రూ. 5 కోట్లు పైబడి ఉందని, ఆకివీడు నగర పంచాయతీ ఆదాయం కేవలం రూ. 1.50 కోట్లకు మించలేదని అన్నారు.

మహిళా దినోత్సవాలు ప్రారంభం

భీమవరం (ప్రకాశంచౌక్): ఆధునిక కాలంలో మహిళా అబల కాకుండా సబలగా మారిందని, స్త్రీ శక్తి మహా శక్తి అని డీఆర్వో కృష్ణవేణి అన్నారు. శ్రీ విజ్ఞానవేదిక అధ్వర్యంలో పస్తుల సాగరం మున్సిపల్ హైస్కూల్లో ప్రపంచ మహిళా దినోత్సవాలను కృష్ణవేణి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలను గౌరవించే ప్రాంతాలు అభివృద్ధి పథంలో ఉంటాయని అన్నారు. రాష్ట్రపతి స్థాయికి మహిళలు వెళ్లినా, వారిపై అత్యాచారాలు ఆగడం లేదన్నారు. ఇంటికే పరిమితమైన మహిళా నేటి సమాజంలో విద్య వైద్య సామాజిక కళా రంగంలో ముందుంజ ఉంటున్నారని, పురుషులకు ధీటుగా అన్ని రంగాల్లోనూ మహిళలు రాణిస్తున్నారన్నారు. హెచ్ఎం కోడె వెంకటరావు మాట్లాడుతూ మూడున్నర దశాబ్దాలుగా ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి, లయన్స్ క్లబ్ నాయకులు కంతేటి వెంకటరాజు తదితరులు ఆర్వో కృష్ణవేణిని సత్కరించారు. అనంతరం మహిళా సాధికారిత ర్యాలీ నిర్వహించారు.


డీఆర్వో కృష్ణవేణిని సత్కరిస్తున్న దృశ్యం

ఉత్తమ విద్యార్థులతోనే మెరుగైన సమాజం

ఆకివీడు: ఉత్తమ విద్యార్థులతోనే మెరుగైన సమాజం ఏర్పడుతుందని ఆకివీడు రూరల్ సీఐ గీతా రామకృష్ణ చెప్పారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం వ్యక్తిగత, సామాజిక క్రమశిక్షణపై అవగాహనా కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఐ మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి క్రమశిక్షణతో పెరగాలని, విద్యాభ్యాసాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్సై కె.రాజారెడ్డి, హెచ్ఎం. పి.విజయకుమార్, ఉపాధ్యాయులు పెంకి విజయ్‌కుమార్, బీ.శ్రీనివాసం, నాజర్, పెద్దిరాజు పాల్గొన్నారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆకివీడు రూరల్ సీఐ గీతా రామకృష్ణ

కల్యాణ మహోత్సవాలకు అంకురార్పణ

ఉండి: మండలంలోని కోలమూరులో ఉన్న సంతాన గోపాలస్వామి కల్యాణోత్సవాలకు శుక్రవారం అంకురార్పణ చేశారు. ఆలయ కార్య నిర్వాహకవర్గ కమిటీ సభ్యులు, అధికారులు కల్యాణోత్సవాల కోసం భారీ ఏర్పాట్లు చేశారు. అంకురార్పణ సందర్భంగా దెందుకూరి వెంకటసత్యనారాయణ రాజు, వెంకటలక్ష్మీ దంపతులు పీటలపై కూర్చుని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అలాగే స్వామివారికి విశేషార్చనలు చేసి స్వామి వారిని ,అమ్మవార్లను పెండ్లి కొడుకు,పెండ్లి కుమార్తెలుగా చేసే కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. శనివారం నిత్యోపాసన, బలిహరణ, గ్రామోత్సవం అనంతరం సంతాన గోపాలస్వామి, రుక్మిణీదేవి, సత్యభామదేవిల కల్యాణోత్సవాన్ని వేదమంత్రాల నడుమ కన్నుల పండువగా నిర్వహించేందుకు ఏర్పాట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నంబూరి బదిరీనారాయణ రాజు, ఆలయ మేనేజర్ రుద్రరాజు ఫణిరామ కిశోర్, ధర్మకర్తలు కూనపరాజు రామకృష్ణం రాజు, అయినంపూడి లక్ష్మీ, భీమన స్వామిబాబు, పెదపూడి వెంకటలక్ష్మీ నరసింహమూర్తి, చంపాటి వెంకటరామరాజు, జుత్తిగ నాగవేణి తదితరులు పాల్గొన్నారు.


కోలమూరులో కల్యాణోత్సవాలకు ముస్తాబు చేసిన సంతానగోపాలస్వామి.

మహారాజశ్రీ భీమవరం 1st Addl జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P.No.14/2022 in O.S No.209/2018
DHR : [illegible]
J.D.R's 1) [illegible] S/o.[illegible] 2) [illegible] S/o.[illegible]

[illegible]
31.03.2023 తేదీ ఉదయం.10.30 గంటలకు [illegible]

భీమవరం 01.03.2023 — PEPERTI PEDDIRAJU, Advocate, PEDDAMIRAM, Kalla Mandalam, Cell:8143 889 889

బాధితులకు నాయకుల అండ

కాళ్ల: మండలంలోని వేంపాడులో ఆర్అండ్‌బీ రహదారిని ఆనుకుని నివాసం ఉంటున్న తమ ఇళ్లను ఖాళీ చేయమంటున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 70 ఏళ్ల నుంచి నివాసం ఉంటున్న తమను ఓ బడా రైతు ఫిర్యాదుతో అధికారులు ఖాళీ చేయించడానికి ప్రయత్నించడం దారుణమని పేర్కొన్నారు. శుక్రవారం గ్రామాధికారులు నోటీసులు జారీ చేస్తారనే సమాచారంతో స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు బాధితులకు అండగా నిలబడి సమస్యను మండల అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో శుక్రవారం అధికారులు నోటీసులు జారీ చేయలేదు. బాధితులకు ప్రత్యామ్నాయం చూపకుండానే ఇళ్లను ఖాళీ చేయడం దారుణమని మండిపడ్డారు. అవసరమైతే డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు ద్వారా జిల్లా అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్తామని బాధితులకు ధైర్యం చెప్పారు. వీరమల్లు బోసు, వీరమల్లు చిన్న గంగయ్య పాల్గొన్నారు.

విద్యార్థులు భోజనం చేసేలా ప్రోత్సహించాలి

పాలకోడేరు: ష్ట ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న గోరుముద్ద నిర్వహణలో అలక్ష్యం వద్దని, పాఠశాలకు హాజరైన విద్యార్థులందరూ భోజనం చేసేలా ప్రోత్సహించాలని ఎండీఎం జిల్లా సమన్వయకర్త కె.కృష్ణారావు తెలిపారు. పాలకోడేరు మండలం శృంగవృక్షంలోని జెడ్పీ హైస్కూల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి, విద్యార్థులకు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పౌష్టికాహారం అందేలా ఆయాలకు సూచనలు జారీ చేశారు. నాడు–నేడు పనులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం టీఎస్ జగన్నాథరావు, కె.శ్రీనివాసరావు, మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులు భోజనం చేసేలా ప్రోత్సహించాలివి ద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న కృష్ణారావు

దూరప్రాంతాలకు వెళ్లి పింఛన్ అందజేత

భీమవరం అర్బన్: మండలంలోని గూట్లపాడుకు దాసరి వెంకటేశ్వర్లు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై ఏలూరు ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయంత తెలుసుకున్న వలంటీర్ మద్దా భారతి శుక్రవారం ఏలూరు వెళ్లి పింఛన్ అందజేసింది.

ఆకివీడులో..

ఆకివీడు: స్థానిక మాదివాడకు చెందిన శెట్టిపల్లి సీతా మహాలక్ష్మీ అనారోగ్యంతో ఆపరేషన్ చేయించుకుని దొడ్డనపూడి లోని తన కుమార్తె ఇంటి వద్ద ఉంటుంది. విషయం తెలుసుకున్న వలం ఎండీ జబీన్ గురువారం దొడ్డనపూడి వెళ్లి పింఛన్ అందించారు. వలంటీర్‌ను వార్డు కౌన్సిలర్ నిమ్మల నాగు, పలువురు స్థానికులు అభినందించారు.

బాలుడిపై పెంపుడు కుక్క దాడి

ఆకివీడు: మండలంలోని అజ్జమూరు గరువు ప్రాంతంలో ఓ బాలుడిపై పెంపుడు కుక్క దాడి చేసింది. శుక్రవారం సాయంత్రం సెయిండ్ ఎలోీషియస్ స్కూల్ నుంచి వస్తున్న అంపోలు చైతన్యపై స్థానికంగా ఉంటున్న శ్యామ్‌కు చెందిన పెంపుడు కుక్క దాడి చేసింది. విద్యార్థి మెడ పట్టుకోడానికి ప్రయత్నిస్తూ భుజంపై కరిచింది. విద్యార్థి గట్టిగా కేకలు వేయడంతో చేతి మణికట్టుపై కూడా గాయం చేసింది. అయితే ఆ సమయంలో అటువైపుగా మోటర్ సైకిల్‌పై వెళ్తున్న వ్యక్తి బెదిరించడంతో కుక్క ఇంట్లోకి వెళ్లిపోయింది. ఈ కుక్క గతంలో కూడా పలువురిపై దాడి చేసిందని, యజమాని చెప్పినా పట్టించుకోలేదని, తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL

Gr. & 1st Floor, Door No.31-31-21, Sri Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

O. A. No.1153/2022

Between :

Union Bank of India, Rep., by its Manager, Budhavaram Market Branch, P.P Road, Bhimavaram, West Godavari, AP-534201 ... **Applicant Bank**

And

1) Koppireddy Narasimha Murthy, S/o Pentaiah, 2) Yalla Tirumala Raju, S/o Ramachandra Rao.

SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE AS TO WAY THE RELIFS PRAYED FOR SHOULD NOT BE GRANTED

To,

Defendant-1 : 1) Koppireddy Narasimha Murthy, S/o Pentaiah, 20-04-40/2, Pallevari Street, Sunkarapeddayya Street, Bhimavaram, West Godavari, Andhra Pradesh -534201

Defendant-2 : 2) Yalla Tirumala Raju, S/o Ramachandra Rao, 22-13-27, Mogantivari Veedhi, Bhimavaram, West Godavari, Andhra Pradesh -534201.

Whereas the applicant has instituted an application under section 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 against you(Defendant 1and 2) for recovery of sum of mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this Tribunal at **10.30 am** or at such time immediately thereafter according to the convenience of Tribunal on **20.03.2023** to answer the claim.

2. You are directed to collect the annexure on your appearance before the Tribunal.
3. If you intended to file any documents you may file the same with a list along with the written statement.
4. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a pleader/Advocate duly instructed.
5. Take notice that in default of your appearance on the day mentioned herein before. the proceedings will be heard and determined in your absence.

Given under my hand and seal of the Tribunal on this the 27th day of Feb, 2023. At Visakhapatnam

Signature of the Officer Authorized
Debts Recovery Tribunal, Visakhapatnam

పీవీఎల్‌కు ఘన స్వాగతం


పీవీఎల్‌కు స్వాగతం పలుకుతున్న పార్టీ శ్రేణులు

కాళ్ల: డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహారాజుకు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. శుక్రవారం అమెరికా యాత్రను ముగించుకుని స్వదేశానికి వచ్చిన ఆయనకు నియోజకవర్గ స్థాయి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని స్వాగతం పలికారు. పెదఅమీరం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయనను కలిసి పుష్పగుచ్ఛాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.

మావుళ్లమ్మను దర్శించుకున్న చాగంటి

భీమవరం(ప్రకాశం చౌక్): శ్రీమావుళ్లమ్మ అమ్మవారిని శుక్రవారం బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు దంపతులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయప్రధాన అర్చకులు మద్దిరాల మల్లికార్జునశర్మ చాగంటి దంపతులకు వేదాశీర్వాచనం అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ యర్రంశెట్టి భద్రాజీ, దేవస్థాన చైర్మన్ మానేపల్లినాగేశ్వరరావు, ధర్మకర్తలు మావూరి సుందరరావు, ముత్యాల రామారావు, పాల్గొన్నారు.

ఆకట్టుకున్న చాగంటి ప్రవచనాలు

త్యాగరాజు భవనంలో బ్రహ్మశ్రీ డాక్టర్ చాగంటి కోటేశ్వరరావు శ్రీమాత వైభవం, శ్రీహనుమద్వైభవం తదితర ఆధ్యాత్మికపై చేసిన ప్రవచనాలు ఆకట్టుకున్నాయి. పెద్ద సంఖ్యలో జనం తరలివచ్చి ఆయన ప్రవచనాలను ఆలంకించారు.

విద్యార్థులకు పుస్తకాలు, బహుమతుల అందజేత

భీమవరం (ప్రకాశంచౌక్): శ్రీ విజ్ఞానవేదిక అధ్వర్యంలో శ్రీవేంకటేశ్వర బదిర పాఠశాలలో శుక్రవారం ప్రపంచ వినికిడి దినోత్సవాన్ని పురస్కరించుకుని బదిర విద్యార్థులకు పుస్తకాలు, బహుమతులు అందించారు. స్వర్గీయ గంధం మోహన్ దాస్ పేరిట వారి కుమారులు విశ్వేశ్వరరావు 76 మందికి బధిర విద్యార్థులకు పుస్తకాలు, బహుమతులను అందించారు. కార్యక్రమంలో నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి, ఐఎంఏ సభ్యులు డాక్టర్ గంధం విశ్వేశ్వరరావు, ప్రిన్సిపల్ పుణ్యవతి తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలపై అవగాహన

సాక్షి, భీమవరం: మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థలు, గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తామని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు .డి పెద్దిరాజు ఎపీప్రియు రవిప్రకాష్‌కు తెలిపారు. శుక్రవారం ఈ మేరకు ఎస్పీకి డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు.

డీఎన్నార్‌లో నామినేషన్స్ ప్రక్రియ పూర్తి

సాక్షి, భీమవరం: స్థానిక డీఎన్నార్ కళాశాల పాలకవర్గ ఎన్నికల్లో నామినేషన్స్ చివరి రోజు శుక్రవారం అధ్యక్ష పదవికి ప్రస్తుత అధ్యక్షుడు గోకరాజు వెంకట నర్సింహరాజు నామినేషన్ దాఖలు చేశారు. కార్యదర్శి పదవికి 3 నామినేషన్స్, గవర్నింగ్ బాడీ పదవులకు 20 నామినేషన్స్ దాఖలయ్యాయి. శనివారం నామినేషన్స్ పరిశీలిస్తామని ఎన్నికల అధికారి కె.రఘురామ్ తెలిపారు.